క్లుప్తంగా

వీధి కుక్కలను నివారించాలి

నారాయణఖేడ్: పట్టణంతో పాటు, గ్రామాల్లో వీధి కుక్కల బెడదను నివారించాలని డీవైఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్షుడు మహిపాల్ విజ్ఞప్తి చేశారు. వీధుల్లో విచ్చలవిడిగా కుక్కలు సంచరిస్తుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని వాపోయారు. ఈమేరకు శుక్రవారం మండల పంచాయతీ అధికారి ఇందిరమ్మకు వినతిపత్రం అందించారు.

బాధ్యతల స్వీకరణ

ఝరాసంగం(జహీరాబాద్): మండల తహసీల్దార్‌గా తిరుమలరావు బాధ్యతలు స్వీకరించారు. జహీరాబాద్ ఆర్డీఓ కార్యాయంలో ఏఓ విధులు నిర్వహించిన ఆయన బదిలీపై వచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రమైన ఝరాసంగం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన సంజీవరావు ఇటీవల పదవీ విరమణ పొందారు.

సన్మానం



గిరిధర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్: సెట్విన్ చైర్మన్‌గా నియమితులైన గిరిధర్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని సెట్విన్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

ఖాళీ సీట్లను భర్తీ చేయాలి

సంగారెడ్డి టౌన్: ఎస్సీ గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయాలని డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ ఏఓ పరమేశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ జిల్లాలో ఖాళీగా ఉన్న గురుకులాల్లో సీట్లను భర్తీ చేసి పేద విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్లు

సంగారెడ్డి టౌన్: పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జానకిదేవి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 12వ తేదీన సంగారెడ్డి మండంలోని ఇస్మాయిల్‌ఖాన్‌పేట్‌లోని పాలిటెక్నిక్ కళాశాలలో పూర్తి సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

విధుల బహిష్కరణ

నారాయణఖేడ్: రాష్ట్ర ఫెడరేషన్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు శుక్రవారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాద దంపతులు అమృత్‌రావు, కవితలపై జనగామ పోలీసులు దాడి చేయడాన్ని నిరసిస్తూ విధులను బహిష్కరించామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సారెడ్డి, కార్యదర్శి లక్ష్మణరావు, న్యాయవాదులు మారుతిరెడ్డి, బోజిరెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, సుధాకర్, శేషారావు, విష్ణు, రాజు, ప్రశాంత్ ఉన్నారు.

వ్యక్తి అరెస్ట్

కల్హేర్(నారాయణఖేడ్): గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. సిర్గాపూర్ మండలం వాసర్ గ్రామం చందర్‌నాయక్ తండాకు చెందిన తుకారం రాథోడ్ పత్తి చేనులో 30 గంజాయి మొక్కలు పెంచుతున్నాడు. నమ్మదగిన సమాచంర మేరకు నిషేధిత గంజాయి మొక్కలను సీజ్ చేసి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ భూమిపై రైతుబంధు, పంట రుణంతోపాటు ఇతర పథకాలు నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణ సమీపంలో గల శ్రీసిద్దేశ్వర స్వామి ఆలయ పాలకమండలిని నియమించేందుకు దేవాదాయ శాఖ కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేశారు. సిద్దేశ్వర ఆలయ గత పాలకమండలి సభ్యుల పదవీకాలం ముగిసింది. నూతన పాలకమండలి కోసం గతంలోనే నోటిఫికేషన్ జారీ చేయగా.. పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. నూతన పాలకమండలిని నియమించేందుకు గత 27న నోటిఫికేషన్ ఇచ్చారు. నోటిఫికేషన్ ఇచ్చిన 20 రోజుల్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆహ్వానించారు.

మద్యం స్వాధీనం

వట్‌పల్లి(అందోల్): ఎర్రారం గ్రామ శివారులోని నేషనల్ హైవే పక్కన టిఫిన్ సెంటర్ పేరుతో హోటల్‌ను ఏర్పాటు చేసుకొని బెల్టు షాపు నడుపుతున్న లక్ష్మీనారాయణ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ అనీల్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఎస్‌ఐ2 మొగులయ్య, ఏఎస్‌ఐ గౌసొద్దీన్‌లు హోటల్‌పై దాడి జరిపి షాపులో 26 బీర్లు, 8 ఆఫ్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

ఘనంగా నాగుల పంచమి

జిల్లావ్యాప్తంగా నాగుల పంచమిని శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు ఉదయమే నూతన వస్త్రాలు ధరించి వివిధ దేవాలయాలకు చేరుకున్నారు. పవిత్ర శ్రావణ మాసంలో శుక్రవారం వచ్చిన పండుగను పురస్కరించుకొని నాగ దేవతలకు ఆవు పాలు పోసి, పండ్లు, ఫలహారాలు, పువ్వులను సమర్పించారు. అపై ప్రత్యేక పూజలు చేసి మొక్కులను చెల్లించుకున్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నారు.



సదాశివపేట(సంగారెడ్డి): శంభులింగేశ్వర మందిరంలో..



జోగిపేట(అందోల్): పుట్ట వద్ద పూజలు నిర్వహిస్తున్న మహిళలు



జహీరాబాద్‌లో నాగదేవతను దర్శించుకుంటున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి



కందిలో పుట్ట వద్ద పూజలు చేస్తున్న మహిళలు



నారాయణఖేడ్: పాములపుట్టవద్ద పూజలు చేస్తున్న మహిళలు, యువతులు



న్యాల్‌కల్‌లో పాముల పుట్ట వద్ద పాలు పోస్తున్న మహిళలు



జహీరాబాద్‌లో నాగదేవత ఆలయం పుట్ట వద్ద పాలుపోసి దర్శించుకుంటున్న మహిళలు

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

పటాన్‌చెరు టౌన్: ఆధ్యాత్మిక కార్యక్రమాలతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. శ్రీవెంకటేశ్వర భక్త బృందం అధ్యక్షుడు సీసాల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు నుంచి తిరుమలకు 30 మంది మహా పాదయాత్రగా వెళుతూ శుక్రవారం మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే, కార్పొరేటర్ మెట్టు కుమార్, కాంగ్రెస్ నేత నీలం మధు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్, నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డిలు పాల్గొని భక్తబృందాన్ని సన్మానించారు. పటాన్‌చెరుకు చెందిన సీసాల రాజు తిరుమలకు 20వ సారి పాదయాత్రగా వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర భక్త బృందం సభ్యులు, పటాన్‌చెరు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మహా పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే

చెక్కుల పంపిణీ

పటాన్‌చెరు: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ నిరుపేదలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో వివిధ మండలాలకు చెందిన 271 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

బియ్యం పట్టివేత

న్యాల్‌కల్(జహీరాబాద్): రేషన్ బియ్యాన్ని పట్టుకున్న ఘటన మండల పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. హద్నూర్ పోలీసుల కథనం ప్రకారం.. నారాయణఖేడ్ మండలం ర్యాకల్ గ్రామం పలుగు తండాకు చెందిన నేనావత్ విజయ్ నాయక్ రేషన్ బియ్యాన్ని ప్రజల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి చాల్కి చౌరస్తా వద్ద ఓ షెటర్‌లో నిల్వ ఉంచాడు. నమ్మదగ్గ సమాచారం మేరకు శుక్రవారం సివిల్ సప్లయ్ అధికారులు, పోలీసులు 26 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నారు. వాటి విలువ రూ.46,800 ఉంటుందన్నారు. విజయ్ నాయక్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు.

నోటిఫికేషన్ జారీ

రాయికోడ్(అందోల్): రాయికోడ్‌లోని భద్రకాళి సమేత వీరభద్రేశ్వర ఆలయ ధర్మ కర్తల మండలి ఏర్పాటుకు దేవాదాయ శాఖ నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆలయ ఈఓ శివరుద్రప్ప తెలిపారు. అందుకు సంబంధించిన నోటిఫికేషన్ పత్రాలను తహసీల్దార్, గ్రామ పంచాయతీ, ప్రధాన కూడళ్ల వద్ద ప్రదర్శన కోసం అతికించామన్నారు. ఆసక్తి ఉన్నవారు 20 రోజుల్లో జిల్లా కేంద్రం సంగారెడ్డిలోని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

తొమ్మిది మందికి జరిమానా

పటాన్‌చెరుటౌన్: డ్రంకెన్‌డ్రైవ్‌లో తొమ్మిది మంది పట్టుబడిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ సీఐ లాలూ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం... బుధవారం, గురువారం నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్‌లో 10 మందిని పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన వాహనదారులను శుక్రవారం సంగారెడ్డి కోర్టులో హాజరు పర్చగా, జడ్జి 9 మందికి ఒక్కొక్కరికి రూ. 2 వేలు చొప్పున జరిమానా, అదే విధంగా మరోవ్యక్తికి రూ. 2 వేల జరిమానాతో పాటు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

వినాయకుడి విగ్రహ ప్రతిష్ఠ

పటాన్ చెరు: దేవాలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తుందని కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కేఎస్ఆర్ కాలనీలో వరసిద్ధి వినాయక స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించానన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సదర్ మల్లేష్, శ్రీనయ్య కాలనీ ప్రెసిడెంట్ భాస్కర్, కాలనీ జనరల్ సెక్రటరీ, మనోరంజన్, వెంకట్ స్వామి, లక్ష్మీనారాయణ, ఫణిభూషణ్, ప్రభాకర్‌రెడ్డి, శివమణిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, కాలనీ వాసులు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభోత్సవంలో పాల్గొన్న నీలం మధును సత్కరిస్తున్న నిర్వాహకులు

– పటాన్‌చెరు టౌన్: పోటీ ప్రపంచంలో ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండడానికి ప్రతీ ఒక్కరు భక్తిభావాన్ని అలవర్చుకోవాలని కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామపంచాయతీ పరిధిలోని న్యూటన్ కాలనీలో ఉన్న నాగేంద్ర స్వామి ఆలయ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ఆలయాల నిర్మాణానికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని నీలం అన్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు దత్తు పంతులు, గడిల శ్రీధర్ గౌడ్, సీహెచ్ సంజీవ, వెంకట్ రెడ్డి, అరవింద్‌గౌడ్, అర్జున్, రమేశ్, సురేశ్, ప్రవీణ్ గౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

నారాయణఖేడ్: ప్రపంచ గిరిజన దినోత్సవ వేడుకలను నారాయణఖేడ్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి నివాసగృహం ఆవరణలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహాన్, ప్రకాష్ రాథోడ్ తదితరులు కేక్‌ను చంద్రశేఖర్‌రెడ్డితో కట్ చేయించారు. అనంతరం రమేష్ చౌహాన్, ప్రకాష్ రాథోడ్‌లు మాట్లాడుతూ గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. విద్య, ఉపాధి, వైద్యరంగాల్లో గిరిజనులకు సమాన అవకాశాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పడం ఆనందకరమన్నారు. కార్యక్రమంలో కిషన్ నాయక్, దామర్ గిద్ద మాజీ ఎంపీటీసీ పండరినాథ్ తదితరులు ఉన్నారు.



నారాయణఖేడ్: కేక్‌కట్ చేసి తినిపిస్తున్న డీసీసీ కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

ఘనంగా 'యూత్' ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరులో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బస్టాండ్ సమీపంలో యువజన కాంగ్రెస్ నాయకులు జెండాను ఆవిష్కరించి, ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహారెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, యువజన కాంగ్రెస్ నాయకులు నరేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అతీక్, పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్ మోరే, సతీష్, ఆర్షిత్, రాజు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ దరఖాస్తుల ఆహ్వానం

జహీరాబాద్ టౌన్: రంజోల్ శ్రీసంగమేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్లలో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కె. స్వర్ణలత ప్రకటనలో తెలిపారు. 11వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు కళాశాలలో దరఖాస్తులు స్వీకరించి 12వ తేదీ ఉదయం 10 గంటల నుంచి అడ్మిషన్లు నిర్వహిస్తామని తెలిపారు. అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం కళాశాలలో సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

◆ ఉచితంగా మందులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు) జాతీయ ఫైలేరియా, నులి పురుగుల మందుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డాక్టర్.నేత్రవతి, డాక్టర్. కల్పన ఆధ్వర్యంలో రామచంద్రాపురం పట్టణంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వలంటీర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 10వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఉచితంగా ఫైలేరియా, నులిపురుగుల మందులు అందిస్తామన్నారు.

◆ సన్మానం...

రామచంద్రాపురం(పటాన్‌చెరు) : పటాన్‌చెరు నుంచి తిరుపతికు పాదయాత్రగా వెళ్తున్న సీసాల రాజును శుక్రవారం రామచంద్రాపురం పట్టణంలోని అశోక్‌నగర్‌లో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కాటా సుధాశ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఆమె మాట్లాడుతూ.. వెంకటేశ్వర స్వామి భక్తులు సీసాల రాజు 20 ఏళ్లుగా తిరుపతికి పాదయాత్రగా వెళ్లడం హర్షదాయకమన్నారు.

◆ ఆటోలకు సేఫ్ స్టిక్కర్లు

పుల్‌కల్ (అందోల్): మండల పరిధిలోని ఆటోలకు శుక్రవారం 'మై ఆటో సేఫ్'స్టిక్కర్‌ను అతికించామని పుల్‌కల్ ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై, సురక్షిత ప్రయాణంపై అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్‌లు సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

◆ విధుల బహిష్కరణ

నారాయణఖేడ్: రాష్ట్ర ఫెడరేషన్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు శుక్రవారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాద దంపతులు అమృత్‌రావు, కవితలపై జనగామ పోలీసులు దాడి చేయడాన్ని నిరసిస్తూ విధులను బహిష్కరించామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నర్సారెడ్డి, లక్ష్మణరావు, మారుతిరెడ్డి, బోజిరెడ్డి, సంగమేశ్వర్‌రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఒరిగిందేమీ లేదు : బీజేపీ

జహీరాబాద్ టౌన్: ఇంత వరకు రైతు భరోసా ఇవ్వలేదు.. రైతులందరికి రుణమాఫీ కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు ఒరిగిందేమిలేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సి.అంజిరెడ్డి అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు దుర్గయ్య అధ్యక్షతన శుక్రవారం మండలంలోని హుగ్గెల్లి గ్రామంలో రైతు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌గుప్త, గొల్ల భాస్కర్, విజేందర్‌రెడ్డి, మోహన్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం వార్డెన్ గ్రామాల బాట

జహీరాబాద్: పట్టణంలో కొత్తగా ప్రారంభించిన ప్రీ మెట్రిక్ ఎస్సీ బాలుర వసతి గృహంలో అవసరమైన విద్యార్థుల కోసం వార్డెన్ కృష్ణ గ్రామాల బాట పట్టారు. శుక్రవారం ప్రభుత్వ ఉపాధ్యాయుడు శివశంకర్‌తో కలిసి గోవింద్‌పూర్, మొగుడంపల్లి, మన్నాపూర్, ఇప్పెపల్లి, మొగుడంపల్లి గ్రామాల్లో అర్హులైన విద్యార్థుల కోసం పర్యటించారు.

బాధ్యతగా మొక్కలు పెంచాలి

మునిపల్లి(అందోల్): ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు పెంచాలని మండల ప్రత్యేకాధికారి రమాచారి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని హైద్లాపూర్‌లో పర్యటించారు. గ్రామంలో నెల కొన్న సమస్యలను పరిష్కరించారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి



మొక్కలు నాటుతున్న కమిషనర్ సంగారెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవరాం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట మొక్కలు నాటారు. వార్డు కార్యాలయాల వద్ద కౌన్సిలర్లు ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని వివరించారు.

మాకు న్యాయం చేయండి

రామచంద్రాపురం(పటాన్‌చెరు) : నష్టపరిహారం చెల్లించకుండా తమ భూమిలో నుంచి రోడ్డు వేయడం సరికాదంటూ పలువురు రైతులు శుక్రవారం తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెల్లాపూర్ మైఫెయిర్ నుంచి ఉస్మాన్‌నగర్ వెళ్లే మార్గంలో కొన్నేళ్ల క్రితం రోడ్డు అభివృద్ధి కోసం అధికారులు పనులు ప్రారంభించారని తెలిపారు. ఆ రోడ్డు కింద పోయే భూమికు నష్టపరిహారం ఇవ్వాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదన్నారు. ఈవిషయంపై కోర్టుకు కూడా వెళ్లామని తెలిపారు. కాగా కొద్ది రోజుల క్రితం అధికారులు ఎలాంటి సమాచారం లేకుండా రోడ్డు వేశారని వివరించారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.



తమ భూములలో నుంచి రోడ్డు వేశారని చూపుతున్న రైతులు

ముగిసిన స్వచ్ఛదనం- పచ్చదనం

న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలోని వివిధ గ్రామాల్లో ఐదు రోజులుగా నిర్వహించిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం శుక్రవారం ముగిసింది. చివరిరోజున గ్రామాల్లో పర్యటించిన అధికారులు, వైద్య సిబ్బంది పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు మొక్కలు నాటారు. హద్నూర్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో జహీరాబాద్ రూరల్ సీఐ హన్మంత్ మొక్కలు నాటగా, రేజింతల్, మిర్జాపూర్(బి) తదితర గ్రామాల్లో వైద్యులు, వైద్య సిబ్బంది పరిసరాలను పరిశీలించారు.

జహీరాబాద్: మండలంలోని శేఖాపూర్ గ్రామంలో శుక్రవారం డివిజనల్ పంచాయతీ అధికారి అమృత పర్యటించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. డ్రైడే ఫ్రైడే కార్యక్రమం తీరును పరిశీలించారు. హెల్త్, అంగన్‌వాడీ, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి మొక్కలు నాటారు.

జహీరాబాద్ టౌన్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మొగుడంపల్లి మండల ప్రత్యేక అధికారి గోపాల్ సింగ్ పేర్కొన్నారు. డ్రై డే పురస్కరించుకుని శుక్రవారం మొగుడంపల్లిలో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.

కంగ్టి(నారాయణఖేడ్): పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని కంగ్టి మండల ప్రత్యేకాధికారి నూతన్‌కుమార్ తెలిపారు. మండలంలోని తుర్కవడ్గాంలో శుక్రవారం స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.



హద్నూర్ పోలీస్‌స్టేషన్‌లో మొక్క నాటుతున్న సీఐ

నారాయణఖేడ్: నారాయణఖేడ్ ఏరియా ఆస్పత్రి ఆవరణలో శుక్రవారం డ్రైడే – ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రమేశ్ ఆధ్వర్యంలో సిబ్బంది వైద్యశాల పరిసరాలు శుభ్రం చేశారు.

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలో మున్సిపల్ కమిషనర్ ఉమా ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే నిర్వహించారు. 24వ వార్డులో ఇంటింటికీ తిరిగి టైర్లు, వాడకుండా వదిలేసిన వస్తువులను శుభ్రం చేశారు. 1, 6 వార్డుల్లో శిథిలమైన భవనాల గోడలను జేసీబీతో తొలగించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గడ్డిని తొలగించారు. చెరువు కట్టకు ఒకవైపు మొక్కలు నాటి నీరుపోశారు.

పటాన్‌చెరు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా..ఐదో రోజైన శుక్రవారం మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో చేపట్టిన డ్రైడే కార్యక్రమాలలో పాల్గొన్నారు.

ముగ్గురికి చేరిన మృతుల సంఖ్య

పటాన్‌చెరు టౌన్: పాశమైలారం పారిశ్రామిక వాడలోని విరూపాక్ష పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి చెందారు. సీఐ స్వామి గౌడ్ కథనం మేరకు.. పటాన్‌చెరు మండలం పాశమైలారం విరూపాక్ష పరిశ్రమలో బాయిలర్‌లో బొగ్గులు వేసే క్రమంలో మంటలు చెలరేగి ముగ్గురు తీవ్రంగా, ఇద్దరు స్వల్పంగా జూలై 27న గాయపడిన విషయం తెలిసిందే. ఈనెల 2వ తేదీన ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరు కూకట్‌పల్లిలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పటాన్‌చెరు మండలం ఇంద్రేశంకి చెందిన అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డి పేటకి చెందిన హరిప్రసాద్ శుక్రవారం మృతి చెందారు.

ఉచిత సాంకేతిక సాయం

మునిపల్లి(అందోల్): సిమెంట్ వినియోగదారులకు ఉచిత సాంకేతిక సహాయం అందిస్తామని భారతీ సిమెంట్ సీనియర్ టెక్నికల్ సర్వీసెస్ శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం మునిపల్లి మండలంలోని బుదేరా మదీనా ట్రేడర్స్ ఆధ్వర్యంలో తాపీ మేస్త్రీలకు భారతీ అల్ట్రాఫాస్ట్ సిమెంట్ నాణ్యతపై అవగాహన కల్పించారు. భారతీ సిమెంట్ వ్యాపారంలో తిరుగులేని సంస్థగా ఎదిగిందన్నారు. భారతీ సిమెంట్ స్లాబ్‌లు, పిల్లర్లు, బ్రిడ్జీలు, రహదారులకు సరైన ఎంపిక అని పెర్కొన్నారు. అంతకు ముందు మేస్త్రీలకు రూ.లక్ష ప్రమాద బీమా పత్రాలను అందజేశారు. టెక్నికల్ ఆఫీసర్ శ్రీకాంత్, డీలర్ ఎండీ. అబ్దుల్ రహీమ్, ఎండీ.అబ్దుల్ ఖయూం, మేస్త్రీలు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

నారాయణఖేడ్: మున్సిపాలిటీ కార్యాలయంలోని సిబ్బంది, కార్మికులకు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముందుగానే వీటిని పంపిణీ చేసినట్లు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్‌లు తెలిపారు. కమిషనర్ జగ్జీవన్, వివేకానంద్, రాజేష్ చౌహాన్, నర్సింహులు, మాజీద్, రామక్రిష్ణ, హన్మంతు పాల్గొన్నారు.